క్లుప్తంగా

డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు



ఆమనగల్లులో డీవైఎఫ్ఐ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్ఐ వెంకటేశ్, నాయకులు

ఆమనగల్లు: డ్రగ్స్, గంజాయిలాంటి మత్తు పదార్థాలను నిర్మూలించి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని ఆమనగల్లు ఎస్ఐ వెంకటేశ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం డీవైఎఫ్ఐ రూపొందించిన 'డ్రగ్స్ నిర్మూలిద్దాం' పోస్టర్లను డీవైఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, వినోద్, చంద్రశేఖర్, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: చరికొండ గ్రామంలో 18న సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణను నిర్వహించనున్నట్లు, మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్ తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని, గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఆహ్వానపత్రిక అందజేశారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బాలగొని బాలరాజ్‌గౌడ్, సంఘం రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మెన్ విజయ్‌కుమార్‌లను కూడా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారంపై హర్షం

తలకొండపల్లి: గవర్నర్ కోటలో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం, అమేర్ అలీ ఖాన్‌లకు శుక్రవారం మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ శుభాకంక్షలు తెలిపారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి



వర్ధంతిలో బీజేపీ నాయకులు

తుర్కయంజాల్: భారతరత్న, దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, పలుస శ్రావణ్ కుమార్ గౌడ్, సామ అల్వాల్ రెడ్డి, పుల్లగుర్రం మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

శుభాకాంక్షల వెల్లువ



బొకే ఇస్తున్న వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి

తుక్కుగూడ: తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్, జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్ ఎమ్మెల్సీగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పీఆర్టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పున్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డిలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

కొందుర్గు: మండల కేంద్రంలో శుక్రవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పసుపు, కుంకుమ, వేప కొమ్మలతో అలంకరించిన బోనాలను తలపై పెట్టుకొని మేళతాళాల మధ్య ఊరేగింపుగా బయలుదేరారు. ఈ ఉత్సవాల్లో శివసత్తుల పూనకాలు, పోత రాజుల విన్యాసాలు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు

నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారాన్ని నిర్వహించుకున్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నివాసాల్లో లక్ష్మీదేవిని ప్రతిష్ఠించి నిష్ఠగా ఆరాధించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి, ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి నైవేద్యం, తీపి వంటకాలు సమర్పించారు.



ఇబ్రహీంపట్నం: త్రిశక్తి అలయంలో మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ఆమనగల్లు: వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తున్న మహిళలు



కడ్తాల్: వరలక్ష్మీ వ్రత పూజ నిర్వహిస్తున్న భక్తులు



ఇబ్రహీంపట్నం: వరలక్ష్మీపూజలో మహిళలు



తలకొండపల్లి: పూజలు చేస్తున్న రాజమోని రాణి



ఇబ్రహీంపట్నం రూరల్: పూజలో మాజీ ఎంపీటీసీ మంగ



యాచారం: జ్ఞాన సరస్వతి



ఇబ్రహీంపట్నంలోని త్రిశక్తి అలయంలో



మాడ్గుల: కొలుకులపల్లిలో అమ్మవారు

వాటర్ ఫిల్టర్ ప్రారంభం

మంచాల: కాగజ్ ఘట్ గ్రామంలో శుక్రవారం వీఆర్ వన్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన తాగునీటి ఫిల్టర్‌ను కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌వన్ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటికి ఫిల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మంచాల పోలీస్ స్టేషన్లో కూడా తాగునీటి ఫిల్టర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ బాబ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ అజిత వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కావలి శ్రీనివాస్, ఎడ్మా నరేందర్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, అశ్వల బాలరాజు, పరమేష్, వెంకటేష్, శిల్పారెడ్డి, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



ఫిల్టర్‌ను ప్రారంభించిన మల్‌రెడ్డి తదితరులు

అధికారులకు ఘన సన్మానం



ఎస్ఐ శివశంకర వరప్రసాద్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: ఉత్తమ సేవలు అందించినందుకు గాను తహసీల్దార్ ముంతాజ్, ఎస్ఐ శివశంకర వరప్రసాద్‌లకు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందజేసినందుకు వారిని స్థానిక కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ, బీచ్యానాయక్, హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి చేగూరి వెంకటేశ్, యాదగిరిరెడ్డి, శంకర్, శ్రీశైలం, జహంగీర్‌బాబా, పాండు, చిన్నయ్య, సత్యంయాదవ్, రాజేశ్, భాను కిరణ్, అశోక్, మల్లేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయంజాల్: సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏడీఈ వినోద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకూ, నాదర్ గుల్ సబ్ స్టేషన్ పరిధిలో 11 గంటల నుంచి 11.30 వరకూ, తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ పరిధిలో 11.30 నుంచి 12 గంటల వరకూ, ఆపిల్ అవెన్యూ ఫీడర్ మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 వరకూ, టీసీఎస్ ఫీడర్ మధ్యాహ్నం 1 గంట నుంచి 1.30గంటల వరకూ, కమ్మగూడ, ఫీడర్ 1.30 గంట నుంచి 2గంటల వరకూ నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఆమనగల్లు: చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు: సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. మాలెపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ నిమిత్తం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఎంఆర్ఎఫ్ పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో రూ.5 లక్షల చెక్కు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలెపల్లి గ్రామ నాయకులు కృష్ణ, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: చెక్కు అందజేస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్‌లో..

కడ్తాల్: మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఎగిరిశెట్టి శంకరయ్యకు రూ.60 వేలు, పాతిమాకు రూ.20వేలు మంజూరయ్యాయి. వాటిని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ ఆనంద్, మాజీ ఉప సర్పంచ్ శారదపాండు, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, అంజి, ఇర్షాద్, రమేశ్, శ్రీను, భీమన్, మహేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

- మాజీ మంత్రి దిష్టిబొమ్మ దహనం
- మహిళలకు క్షమాపణ చెప్పాలి



ఇబ్రహీంపట్నం: కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళలు

ఇబ్రహీంపట్నం: మహిళలను కించపరిచేవిధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం ఇబ్రహీంపట్నంలో మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. మహిళలోకానికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ఆమనగల్లు: ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళలను కించపరిచేలా మాట్లాడిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్యలు డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారి రాజీవ్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు. ధనుంజయ, కృష్ణనాయక్, విజయ్, ఖాదర్, శ్రీశైలం, బాబా, మెడిగడ్డ రవీందర్‌నాయక్, ఎంగలి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: కేటీఆర్ అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, పాండునాయక్, హన్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల: మాడ్గుల మండలంలోని చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ అనుచితంగా మాట్లాడటం అవమానకరంగా ఉందన్నారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య, దేవయ్య, భాస్కర్, శరత్ రెడ్డి పాల్గొన్నారు.



ఆమనగల్లులో..



కడ్తాల్: దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాడ్గులలో కాంగ్రెస్ నాయకులు

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర కార్యదర్శి సీతారాములు

మంచాల: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సీతారాములు పేర్కొన్నారు. 18న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ సంవత్సరం ఆగస్టు 16 తేదీ నుంచి 18వ తేదీ వరకూ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గీతన్నల చైతన్య యాత్ర నిర్వహించనున్నామని తెలిపారు. మహేష్, యాదయ్య, సుధాకర్, బాబయ్య, శ్రీనివాస్ గౌడ్, సాయి కుమార్, వీరేశ్ గౌడ్, నాగరాజుగౌడ్, వెంకటేష్, భాస్కర్, నవీన్, నితిన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీతారాములు తదితరులు

మాడ్గులలో..

మాడ్గుల: సర్వాయి పాపన్న గౌడ్ జయంతికి తరలిరావలని పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ చైర్మన్ కొత్త పాండు గౌడ్, కన్వీనర్ కొప్పుల జగన్ గౌడ్ పిలుపునిచ్చారు. అవురుపల్లి గ్రామం నుంచి పాపన్న గౌడ్ శోభయాత్ర మాడ్గుల మండల కేంద్రం వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

కొత్తనగరం ఏర్పాటునకు చర్యలు

- హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా కందుకూరు
- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

కందుకూరు: హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా అన్ని వసతులతో ప్రపంచ స్థాయిలో కందుకూరు ప్రాంతంలో కొత్త మహానగరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించనుందని మాజీ ఎమ్మెల్యే కేఎల్ ఆర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెట్ జీరో సిటీ ప్రాంతంలోని వావిళ్లకుంటతండా, బేగరికంచె, ఎస్‌టీఆర్ తండాల్లో ఆయన పర్యటించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రాఫిక్, కాలుష్యం, మురుగు నీటి వ్యవస్థ తదితర సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇక్కడ నాలుగో సిటీగా ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతుందన్నారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలను నెట్ జీరో సిటీలో ఏర్పాటు చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, క్రీడా ప్రాంగణాలు నిర్మించి ఒలంపిక్ స్థాయిలో శిక్షణ ఇచ్చేలా కృషి చేయనున్నామన్నారు. ఓఆర్ఆర్ నుంచి నేరుగా ఇక్కడికి చేరుకునేలా ఫ్లైఓవర్‌తో పాటు మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయన్నారు. భూములు ఎవరూ అమ్ముకోవద్దని, భూముల ధరలు గణాల్లో పెరుగుతాయన్నారు. ఇక్కడ ఏర్పాటయ్యే కంపెనీలు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్, రాణాప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎ.పాండుగౌడ్, జి.ప్రభాకర్‌రెడ్డి, చిర్ర సాయిలు, ఎండీ అఫ్జల్‌బేగ్, జి.ప్రభాకర్‌రెడ్డి, డి.శ్రీధర్‌ముదిరాజ్, రాంచంద్రారెడ్డి, ఎస్.పాండు, బి.భూపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణ, సుధాకర్, రాంరెడ్డి, రూప్లానాయక్, జగన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తదితరులు

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఎమ్మెల్యే సబితారెడ్డి



పహాడీషరీఫ్: చెక్కు అందజేస్తున్న సబితారెడ్డి

మహేశ్వరం: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగుల్‌దోన తండాలోని పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన ఎనిమిది మందికి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులు గణేష్, సయ్యద్ అబ్దుల్ ఖాదర్, అంజమ్మ, నసీస్ సుల్తానా, షేక్ అహ్మద్, యాసీన్, నాగేశ్వర్ రావు, యంజాల రాజమణిలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హమెద్, యంజాల జనార్దన్, అర్జున్, సయిద్ పటేల్, పోలెమోని నాగేష్ ముదిరాజ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

హుడాకాంప్లెక్స్: ఎస్ఎన్‌డీపీ నాలాల కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6 కోట్ల నిధులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుని కాలయాపన చేస్తోందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపునకు గురైన సరూర్‌నగర్ డివిజన్ ఎస్‌బీఐకాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ నాలాల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించిందని గుర్తుచేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు లోకసాని కొండల్‌రెడ్డి, ఋషి, సర్కిల్ అధికారులు ఉన్నారు.

బంద్ ప్రశాంతం

తుక్కుగూడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై చేస్తున్న దాడులను నిరసిస్తూ శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. శ్రీశైలం జాతీయ రహదారిపై వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసి వేయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ మాట్లాడారు. బంగ్లాదేశంలో హిందువులను వేధించి, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు. ఈ దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కాంటేకర్ మధు మోహన్, కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, ఎం అశోక్, జె.సుధాకర్, శ్రీనివాస్ నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదం

కాంగ్రెస్ చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్



మొయినాబాద్‌రూరల్: క్రీడలు ఆడడంతో శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. మండలంలోని తోల్‌కట్టలో మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీ ముగింపు సమావేశంలో భీంభరత్ పాల్గొని విజేతలకు నగదు, షీల్డ్‌లు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల వైపు ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, అమీద్‌ఖాన్, రవీందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, మల్లేశ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.